కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
శనివారం 08 ఫిబ్రవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# అర్జున సీడ్స్ ప్రదర్శన గ్రాండ్ సక్సెస్

- ఏపీ, తెలంగాణ రాష్ట్రాలనుండి తరలివచ్చిన రైతులు
- రైతు లింగయ్య, మంగమ్మ దంపతులకు సన్మానం
- వందలాది మంది రైతుల రాకతో సందడిగా రాయపాడు గ్రామం
- ఫీల్డ్ నిర్వహించిన ఎన్ సీ కృష్ణారెడ్డి నలజాల ప్రవీణ్ కు అన్నదాతల అభినందనలు

4

- అన్నదాతలకు మిర్చితోట వద్ద ఆత్మీయ విందు



# అమెరికా దుర్మార్గ చర్యను ఖండించండి



- భారతీయ యువకులకు సంకెళ్లు వేస్తే ప్రధాని మోడీ మౌనమా..?
- నున్నా నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

అమెరికాలో కొంతమంది చట్టవిరుద్ధంగా ప్రవేశించారని వారిని నిర్బంధించి సంకెళ్లు వేసి భారతదేశానికి పంపించటం తప్పుడు చర్యని, సంకెళ్లు వేయటం అనేది సామ్రాజ్యవాద దుర్మార్గపు ట్రంప్ నీతి అని, దీనిని సభ్య సమాజం ఖండించాలని 140 కోట్ల మంది ఉన్న భారతదే శాన్ని ప్రధానమంత్రి మోడీని అవమానపరచడమే అని అన్నారు. కొద్దిమంది ఉద్యోగ అవకాశాలు కోసం అనేక కన్సల్టేషన్ సెంటర్స్ ద్వారా అమెరికా వెళ్లడం జరిగిందని అమాయకమైనటువంటి యువకులు చెప్పిన విషయాలను ఆధారంగా వారు అమెరికా వెళ్ళటం ఉద్యోగ అవకాశాలు రాక అనేక ఇబ్బందులకు గురికావటం జరుగుతుందని ఈ క్రమంలోనే ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత అనుమతి లేని వలసదారులందరిని వారి దేశాలకు పంపించే క్రమంలో అమానుషంగా వ్యవహరించిం దని భారతీయుల చేతులకు మిగతా 2లో..



## నేడే లలితా జ్యూయలరీ మార్ట్ ప్రారంభం

- అతిథులను ఆహ్వానించిన సంస్థ ఎండీ డా.కిరణ్ కుమార్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి నేడు లలిత జ్యువెలరీ 60 వ షోరూం ఖమ్మంలో ఓపెనింగ్ కార్యక్రమానికి స్వయంగా ఆహ్వానించిన చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డా ఎం కిరణ్ కుమార్ ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, జిల్లా కాంగ్రెస్ కార్యాలయ మేనేజర్ అన్నెం గోపాలరావులు పాల్గొన్నారు.

## మల్లు అనంతరాములు ఘాటు వద్ద మల్లు నందిని నివాళులు





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

స్నానాల లక్ష్మీపురం గ్రామంలో కేంద్ర మాజీ మంత్రి,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ మాజీ అధ్యక్షులు మల్లు అనంతరాములు గారి వర్ధంతి సందర్భంగా వారి ఘాట్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి వర్యులు గౌరవనీయులు మల్లు భట్టి విక్రమార్క సతి మణి అమ్మ ఫౌండేషన్ చెర్మన్ మల్లు నందిని విక్రమార్క అనంతరాములు గారి సమాధి వద్ద పూలమాల వేసి, పుష్పగుచ్ఛాలు ఉంచారు, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పిసిసి మెంబర్ వడ్డె నారాయణ, జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, శీలం నర్సిరెడ్డి, పమ్మి అశోక్, మాదినేని రమేష్ తదితరులు నివాళులు అర్పించారు.

# అమెరికా దుర్మార్గ చర్యను ఖండించండి

(మొదటిపేజీ తరువాయి..)

సంకెళ్లు వేసి వారిని కదలనీయకుండా కట్టడి చేసి అమెరికా సైనిక విమానంలో సుదీర్ఘంగా ప్రయాణం చేయించారని పౌరుల పట్ల ఇంత అమానుషంగా ప్రవర్తిస్తుంటే మోడీ ప్రభుత్వం పిరికి పందలాగా వ్యవహరించిందని ప్రధాని మోడీ అమెరికాకు, అధ్యక్షుడు ట్రంప్ కు భయపడుతున్నాడని దేశ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసే ఈ అమెరికా చర్యలను ప్రతి ఒక్క భారతీయుడు ఖండించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు.భారతీయ యువకులకు సంకెళ్ళు వేసి నిర్బంధించడాన్ని ఖండిస్తూ సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్ఎస్పి సెంటర్లో అమెరికా అధ్యక్షుడు ట్రంపు, ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగాజరిగిన సభకు సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, కళ్యాణం వేంకటేశ్వరరావు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, మాదినేని రమేష్, బండి పద్మ, సీనియర్ నాయకులు ఎం. సుబ్బారావు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, నందిపాటి మనోహర్, ఎం ఏ జబ్బార్ ఎస్.కె వి ఎ మీరా దొంగల తిరుపతిరావు మెరుగు రమణ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ అర్బన్ కార్యదర్శి బత్తిని ఉపేందర్, ఆర్. ప్రకాష్, డివిజన్ కమిటీ సభ్యులు నర్రా రమేష్, సిహెచ్. భద్రం, అమరావతి, చిరంజీవి, 35వ డివిజన్ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకటరావు, ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్ బాధ్యులు యెనిగండ్ల శ్రీనివాసరావు, శ్రీమన్నారాయణ, జె.నాగేశ్వరరావు, వాసిరెడ్డి వీరభద్రం, బీబీ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## త్యాగమూర్తి మాత రమాబాయి మహిళలకు ఆదర్శమూర్తి

- మహిళా ప్రాంగణం అధికారి వేల్పుల విజేత

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



మాత రమాబాయి అంబేద్కర్ మహిళలకు ఆదర్శమూర్తి అని మహిళ ప్రాంగణపు అధికారి వేల్పుల విజేత కొనియాడారు. శుక్రవారం వీరనారీమణుల ఆశయ సాధన సమితి కార్యాలయ ఆవరణలో మాత రమాబాయి జయంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించా రు. వీరనారి మణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో మాత రమాబాయి జయంతిని పురస్కరించుకొని , ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి , నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రమాబాయి సేవలను కొనియాడారు. మాత రమాబాయి తో పాటు ఇతర వీర నారి మణుల చిత్రపటాలకు కూడా పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విజేత మాట్లాడుతూ తన భర్త డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా మారే ప్రక్రియలో నిరంతరం ప్రోత్సాహం అందించిన రమాబాయి ధన్యజీవురాలని పేర్కొన్నారు. తన జీవితంలో అత్యధిక సంతానాన్ని కోల్పోయిన , నిరంతరం పేదరికం అనుభవిస్తూ కూడా తన భర్త అంబేద్కర్ ఉన్నతికి అనుక్షణం పాటుపడిన రమాబాయి జీవితం నుండి మనం ఎంతో పూర్తి పొందాల్సిన అవసరం ఉందన్నారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిటైర్డ్ సీఐ పొల్లూరు నాగయ్య , తెలంగాణ ఉద్యమకారుడు పాలకుర్తి కృష్ణ, వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , లీగల్ అడ్వైజర్ షేక్. నజీమా , జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి , కార్యదర్శి స్పందన , సహాయ కార్యదర్శి కృష్ణవేణి నాయకులు విజయ ,ఝాన్సీ ,నాగమణి ,నాగేంద్ర, సంధ్య ,సుభద్ర ,భవాని, కవిత , సుశీల, లక్ష్మి ,లలిత ,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు రవీంద్ర నాయక్ ,అఖిల్, రామ్మూర్తి, నాగేశ్వరావు ,సంజీవరావు, జగదీష్ , గాయకుడు ఫక్రుద్దీన్ , రావుల వెంకట్ , ప్రకాష్ , వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలకు సిద్ధం కండి

- ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ ప్రధాన కార్యదర్శి వి.ఎస్ రావు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బస్సుల స్కీములలో మార్పులు చేయాలని,కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్సుల విధానంలో మార్పుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పోరాడాలని,తెలంగాణ ఆర్టీసీ నే నేరుగా విద్యుత్ బస్సులను కొని నిర్వహించేందుకు వీలైన విధానాలను రూపొందించాలని,విద్యుత్ బస్సులను కార్పొరేట్లకు కాకుండా కార్పొరేషన్లకు ఇవ్వాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్-ఎస్ డబ్ల్యూ ఎఫ్(సిఐటియు అనుబంధం)ప్రధాన కార్యదర్శి వజ్రాల శ్రీనివాసరావు(విఎస్ రావు)డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం ఖమ్మం బస్ డిపో వద్ద ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం రీజనల్ అధ్యక్షులు బాణాల రాంబాబు అధ్యక్షతన "విద్యుత్ బస్సులు- ప్రజలు, ఆర్టీసీ" లపై ప్రభావం అనే అంశంపై ఏర్పాటైన బహిరంగ సదస్సు లో వజ్రాల శ్రీనివాసరావు ప్రధాన వక్తగా పాల్గొన్నారు. వజ్రాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సాంప్రదాయ ఇంధన ఖర్చులు తగ్గించడం,పర్యావరణ పరిరక్షణ కోసం పథకాలు,ఆర్థిక ప్రోత్సాహకాలతో విద్యుత్ బస్సులను ప్రవేశపెడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు ఆర్టీసీలకు ఇవ్వకుండా కేవలం కార్పోరేట్లకు లాభం కలిగించేలా విధానాల రూపొందించారని ఆరోపించారు.

# నేడే గ్రాండ్ లాంచింగ్...

- లలితా జ్యూయలర్స్ మార్ట్ ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి
- ఖమ్మం నగరంలో 60వ బ్రాంచ్ సిద్ధం
- ముఖ్య అతిథులుగా అతిరథ మహారథులు

వనం నాగయ్య, కెరటం న్యూస్

బంగారు వెండి వజ్రాభరణాల వ్యాపారంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో తిరుగులేని జైత్రయాత్ర కొనసాగిస్తున్న లలితా జ్యువెలరీ మార్ట్ లిమిటెడ్ సంస్థ తన




60వ బ్రాంచను శనివారం ఖమ్మంలో ప్రారంభించుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రధానంగా సంస్థ అధినేత డాక్టర్ కిరణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీలు వద్దిరాజు



రవిచంద్ర, రామ సహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, పలువురు ఎమ్మెల్యేలు, ఖమ్మం నగర మేయర్ నీరజ తో పాటు వివిధ పార్టీలకు చెందిన రాజకీయ, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు. కాగా లలిత జ్యువెలరీ మార్ట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలో భారీ హోర్డింగులు ఏర్పాటు చేశారు. ఖమ్మం పట్టణం అంతట స్వాగతం ద్వారాలు ఏర్పాటు చేసి ఆహ్వానం ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

# పార్టీని నమ్ముకున్న వారిని మర్చిపోము

- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం..
- ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ హామీ
- మాజీ జడ్పిటిసిని పరామర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

పార్టీని నమ్ముకొని బీఆర్ఎస్ పార్టీ జెండాను దించకుండా... కష్టాల్లో పార్టీకి అండగా నిలిచిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని వారికి ఏ కష్టం వచ్చినా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులుగా వాళ్ళని భావించి కాపాడుకుంటామని బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు తాతా మధుసూదన్ అన్నారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటి



వద్ద విశ్రాంతి పొందుతున్న సింగరేణి మండలం మాజీ జడ్పిటిసి వాంకుడోత్ జగన్ ను శుక్రవారం ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పరామర్శించారు. సింగరేణి మండలం భాగ్యనగర్ తండా లో గల జగన్ ఇంటికి వెళ్లి, ప్రమాదం కి గల కారణాలు వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి



ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ ధారావత్ మంగీలాల్, నాయకులు ముత్యాల వెంకటప్పారావు, అడపా పుల్లారావు, మాజీ సర్పంచ్ బానోత్ కుమార్, శివరాత్రి అచ్చయ్య, బత్తుల శ్రీనివాసరావు, బాణోత రాందాస్, ఇస్లావత్ బన్సీలాల్, సిద్ధంశెట్టి నాగయ్య, జాలా సాంబ, షేక్ ఖాజావలి, యాకూబ్ పాషా, షేక్ సలీం, గుగులోత్ భాస్కర్, బాబూలాల్, సూక్య, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# బంజారా ఆరాధ్య దైవం సేవలాల్

- ప్రతి గ్రామంలో భోగ్ భండారో నిర్వహించాలి : లైవ్
- అధికారులకు కు వినతిపత్రం అందిస్తున్న లైవ్ నాయకులు
- సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి
- లైవ్ భద్రాద్రి జోనల్ ఇన్చార్జి బాలునాయక్

కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి

కారేపల్లి మండల కేంద్రంలో లంబాడీల ఐక్యవేదిక (లైవ్) ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి ఏర్పాట్లపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బంజారాల ఆరాధ్యదైవం సద్గురు సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15న రాష్ట్రవ్యాప్తంగా



ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు సెలవు దినంగా ప్రకటించాలని తహసిల్దార్ సంపత్ కుమార్, ఎంపీడీవో సురేందర్ కు శుక్రవారం లంబాడి ఐక్యవేదిక (లైవ్) భద్రాద్రి జోనల్ (భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ఖమ్మం) జిల్లాల ఇన్చార్జి బాలునాయక్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ దేశ జనాభాలో 14 కోట్ల మంది ఉన్న బంజారాలు తెలంగాణలో కన్నుల పండుగగా ఈ వేడుక నిర్వహిస్తామన్నారు. బంజారాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సెలవును అధికారికంగా ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సిక్కుల ఆరాధ్యదైవమైన గురునానక్ జయంతి, మహమ్మద్ ప్రవక్త జయంతి ని ఇచ్చే సెలవుల్లో దీనికి



సైతం చేర్చాలన్నారు. రాష్ట్రంలో 12 శాతం (40 లక్షల) జనాభా ఉండటంతో ప్రతి గ్రామంలో భోగ్ బండారో వేడుకను ఐక్యంగా కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించాలని కోరారు. విషయాన్ని ఉన్నతాధికారులకు వివరిస్తానని తాహసిల్దార్, ఎంపీడీవో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు బానోతు రాములు నాయక్, భూక్య సక్రియ నాయక్, ఆంగోత్ రవి (ఠాగుర్), భూక్య రంజిత్ నాయక్, వాంకుడోత్ రమేష్ నాయక్, బానోత్ శంకర్ నాయక్, భూక్య మోతిలాల్ నాయక్, లంబాడీల ఐక్యవేదిక (లైవ్) నాయకులు భుక్య రమేష్, హోట్కర్ రాంబాబు, బానోత్ ప్రేమ్ నాయక్, అంగోత్ కుమార్, జగన్, చంటి, మోహన్, ఇంద్రజిత్ తదితరులు పాల్గొన్నారు.

# డోనాల్డ్ ట్రంపు దురహంకారం

- భారతీయులను (వలస) బేడీలతో తరలించడం సిగ్గుచేటు
- మోడీ నకిలీ దేశ భక్తికి నిదర్శనం
- సీపీఐ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

అమెరికా ఎన్నికల్లో రెండవసారి అధికారంలోకి వచ్చిన డోనాల్డ్ ట్రంపు విపరీత, అరాచక, ఫాసిస్టు విధానాలను అవలంబిస్తున్నా రు. ప్రమాణ స్వీకారం కంటే ముందే అనేక విధానాల రూపకల్పన చేసి, అధికారం చేతిలోకి రాగానే 200 జీవోలకు పైగా ఆర్డర్లను రద్దు చేశారు. మెక్సికోను 51వ రాష్ట్రంగా స్వీకరి స్తామనీ, పనామా కాలువను స్వాధీనం చేసుకుం టానని అహంకార పూరితంగా ప్రకటించాడు. అక్రమ వలసను అరికడతానని మొదటి నుండే అరుస్తున్నారు. ఇలాంటి వలసజీవుల వల్లనే అమెరికా ఆ స్థాయికి ఎదిగిందనే విషయాన్ని మరిచిపోయి, ట్రంపు కంపు వ్యాఖ్యానాలు చేస్తున్నారు. తక్కువ వేతనాలతో లక్షలాది మంది పనిచేస్తూ, అమెరికా ఆర్థిక వృద్ధికి తోడ్పడిన దాన్ని పరిగణలోకి తీసుకోకుండా అహంకారపు వ్యాఖ్యలు చేస్తున్నారు. అయినా వీసాలు లేని వలస ప్రజానీకాన్ని తమ దేశం నుండి కాళ్ళకు, చేతులకు బేడీలు వేసి సైనిక విమానాలలో తరలించడం దుర్మార్గమైన చర్యగా ప్రకటిస్తు న్నాం. ఇది అమెరికా దురహంకార చర్యగా భావిస్తున్నాం. ఈ చర్యను సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. భారత ప్రజల పట్ల ఇంతటి అవమానకర రీతిలో అమెరికా వ్యవహరిస్తున్న, భారత ప్రధాని నరేంద్ర మోడీ నిమ్మకు నీరెత్తినట్లు వుండటం దేశానికే అవమానంగా భావిస్తున్నాం. "క్లోజ్ ఫ్రెండ్" ట్రంపు అని ప్రకటించిన మోడీ, ఈ ఘోరాన్ని చూసి మౌనంగా ఉండి పోవడాన్ని ఏ రకమైన 'దేశభక్తో' చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. నరేంద్ర మోడీ, బీజేపీ దేశభక్తిని ఇప్పుకైనా ప్రజలు ఆలోచించాలని కోరుతున్నాం. విదేశాంగ మంత్రి జయశంకర్ పార్లమెంట్లో మాట్లాడుతూ ఇది ఎప్పుడు జరిగేదే అంటూ అక్రమవలస దారుల పట్ల ఇలాగే వ్యవహరిస్తార ంటూ చులకనగా, అవమానకరంగా వ్యాఖ్యాని ంచడాన్ని ఖండిస్తున్నాం. అమెరికాతో జూనియర్ భాగస్వామిగా కొనసాగుతూ ఇంతటి దాస్యాన్ని ప్రదర్శించడం దేశ ప్రజలకు సిగ్గు చేటు. డోనాల్డ్ ట్రంపు నరేంద్ర మోడీ ఇద్దరి ఫాసిస్టు చర్యలలో భాగంగా కొనసాగుతున్న ప్రక్రియగా అర్థం చేసుకోవాలని కోరుతున్నాం. దీనిపై యావత్ ప్రజానీకం నిరసన తెలియజేయాల్సి ందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.




# అర్జున సీడ్స్ ప్రదర్శన గ్రాండ్ సక్సెస్

- **ఏపీ, తెలంగాణ రాష్ట్రాలనుండి తరలివచ్చిన రైతులు**
- **రైతు లింగయ్య, మంగమ్మ దంపతులకు సన్మానం**
- **వందలాది మంది రైతుల రాకతో సందడిగా రాయపాడు గ్రామం**
- **ఫీల్డ్ నిర్వహించిన ఎన్ సీ కృష్ణారెడ్డి నలజాల ప్రవీణ్ కు అన్నదాతల అభినందనలు**
- **అన్నదాతలకు మిర్చితోట వద్ద ఆత్మీయ విందు**

**సూర్యాపేట, కెరటం న్యూస్ ప్రతినిధి**

నాణ్యమైన విత్తనాల వ్యాపారంలో నాలుగు దశాబ్దాల పైగా నాణ్యత నమ్మకం తో రైతులకు వెన్నుదన్నుగా ఉంటూ వెంకటరమణ సీడ్స్ గాంధీ చౌక్ వారి సౌజన్యంతో శుక్రవారం సూర్యాపేట జిల్లా మోతి మండలం రాయపాడు గ్రామంలో జరిగిన వ్యవసాయ క్షేత్ర పర్యటన గ్రాండ్ సక్సెస్ అయ్యింది ఈ ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన సుమారు వెయ్యి మంది రైతులు తరలివచ్చారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ...ప్రస్తుతం నల్లి తెగులు... తెల్ల తామర... బొబ్బెర... లాంటి చీడపీడలతో పాటు వైరస్ తెగుళ్లతో మిర్చి రైతులు కొన్ని ప్రాంతాలలో తీవ్రంగా నష్టాల పాలవుతున్నారనీ. కానీ అర్జున అనే రకం హైబ్రిడ్ మిర్చి విత్తనాలు సరికొత్త ప్రభంజనం సృష్టిస్తూ.... అర్జున సీడ్స్ తిరుగులేని దిగుబడులు సాధిస్తూ... రైతుల ఇంట సిరుల పంట కురిపిస్తోందని ఖమ్మంలోని గాంధీ చౌక్ కు చెందిన వెంకటరమణ సీడ్స్ అధినేతలు ఎన్ సీ  కృష్ణారెడ్డి, నలజాల ప్రవీణ్, కంపెనీ ప్రతినిధి నాగరాజు... మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి



అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా.. మోతే మండలం... రాయపాడు గ్రామంలోని రైతు ఎర్రబోయిన లింగయ్య వ్యవసాయ క్షేత్రంలో మిర్చి ప్రదర్శన విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం, సూర్యాపేట జిల్లాలకు చెందిన సుమారు 1000 మంది రైతులు, రైతు ప్రతినిధులు, నర్సరీ నిర్వాహకులు, వివిధ కంపెనీల విత్తనాల డీలర్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు భోజనం ఏర్పాటు చేశారు.

**రైతు దంపతులకు ఘనంగా సత్కారం...**

శుక్రవారం సూర్యాపేట జిల్లా మొతె  మండలం రాయపాడు గ్రామంలో విత్తన వ్యాపారంలో సుదీర్ఘ అనుభవం అన్న గాంధీచౌక్ ప్రాంతానికి చెందిన వెంకటరమణ సీడ్స్ నిర్వాహకులు ఎన్ సీ కృష్ణారెడ్డి, నలజాల ప్రవీణ్ సారథ్యంలో యూనివెజ్ వారి అర్జున

చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అర్జున సీడ్స్ తాను స్వయంగా సాగు చేశానని ప్రస్తుత పరిస్థితుల్లో తిరుగులేదు వస్తున్నాయని చాలా ప్రాంతాల్లో మళ్ళీ బొబ్బెర లాంటి వైరస్ తెగులు వ్యాపించిన అర్జున సీడ్స్ కు ఎలాంటి చెడ్డ పెడల బెడద ని లేదని దానికి అనే సాక్ష్యం అని అన్నారు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తాను కూడా అర్జున సీడ్స్ సాగు చేసి మంచి ఫలితాలు నాణ్యమైన దిగబడులు అందుకుంటున్నానని తెలిపారు కంపెనీ ప్రతినిధి నాగరాజు వెంకటరమణ సీడ్స్ నిర్వాహకులు ఎన్ సి కృష్ణారెడ్డి, నలజాల ప్రవీణ్ మాట్లాడుతూ... రాబోవు సీజన్లో రైతులకు సరిపడా అర్జున విత్తనాలు అందజేస్తామని కావలసినవారు ఖమ్మం గాంధీ చౌక్ లోని వెంకటరమణ సీడ్స్ ను సంప్రదించాలని వారు కోరారు సీడ్స్ నమ్మకంగా రైతులకు సేవ చేస్తుందని తెలిపారు.

**పచ్చని పొలాల్లో రైతుల సందడి...**

మోతె మండలం రాయపాడు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన వ్యవసాయ క్షేత్ర ప్రదర్శనలో వందలాది





మాట్లాడుతూ.. అర్జున సీడ్స్ ఎకరానికి కనీసం 30 క్వింటాలకు పైగానే దిగుబడును సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా అర్జున సీడ్స్ సాగు చేసి మంచి దిగుబడులు సాధించిన ఎర్రబోయిన లింగయ్య, మంగమ్మ దంపతులను వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైతులు సిరికొండ గ్రామానికి చెందిన బోల్ల కరుణాకర్ రెడ్డి, తిప్పారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రైతులకు మంచి

అనే హైబ్రిడ్
మిర్చి సాగును చేపట్టి అధిక దిగుబడులు సాధించిన రైతు దంపతులు యరబోయిన లింగయ్య, మంగమ్మ దంపతులకు సన్మానం చేశారు.  ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ.. అర్జిన సీడ్స్ సాగు చేయటం తన అదృష్టమని అన్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో వైరస్ తెగుళ్లు మిర్చిని అతలాకుతలం చేస్తున్నా తను సాగుచేసిన అర్జున సీడ్స్ ఎలాంటి చీడపీడలు లేకుండా దీటుగా పెరుగుతోందని, మంచి నాణ్యమైన దిగుబడులు లభిస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు.

ఖమ్మం మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్

మంది రైతులు వివిధ ప్రాంతాల నుండి తరలి రావడంతో మిర్చి క్షేత్ర ప్రదర్శన సందడిగా మారింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి సమీప మండలాల రైతులు పాల్గొనడంతో పాటు అర్జున సీడ్స్ అధిక దిగుబడులను చూసి హర్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులకు వెంకట రమణ సీడ్స్ నిర్వాహకులు ఎన్ సీ కృష్ణా రెడ్డి, నలజాల ప్రవీణ్ మంచి నాణ్యమైన విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు కెరటం న్యూస్ ఛానల్, దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.



